క్లుప్తంగా

గోశాలకు దాణా వితరణ



దాణా అందజేస్తున్న సమితి ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: మార్గశిర మాస సోమావతి అమావాస్య సందర్భంగా నగరంలోని గొల్లగూడెం ఓమ్ శ్రీ కృష్ణ గోశాలకు సోమవారం శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో రూ.60 వేల విలువగల దాణాను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్తంభాద్రి సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, సభ్యులు పెనుగొండ శ్రీనివాసరావు, దేవరశెట్టి రామారావు, సూరినేటి మల్లేశం, సూర్యనారాయణ, జంగిలి రమణ, పులిపాటి సంపత్‌కుమార్ సోమారపు సుధీర్, ఉమాశంకర్, చల్లా రమేష్, యల్లారావు, వంగవీటి నవీన్, వీవీ సుబ్బారావు, మైలవరపు భద్రయ్య, నరేందర్, మణియార్, ఓం నారాయణ, హనుమంతరావు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: ప్రముఖ బహుళజాతి సంస్థ సదర్‌ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్‌లో ఉద్యోగాలకు తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ సోమవారం తెలిపారు. గతవారం వర్చువల్‌గా నిర్వహించిన అర్హత పరీక్షలో 14 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కళాశాల కరస్పాండెంట్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఏవీవీ శివప్రసాద్, రవీంద్రబాబు, ఎస్.శ్రీనివాసరావు, టీపీఓ సవిత, కోఆర్డినేటర్ ప్రభాకర్, సర్వీసెస్ హెచ్ఆర్. అనూష పాల్గొన్నారు.

వినతుల వెల్లువ..

బిల్లులు మంజూరు చేయించాలని మంత్రి తుమ్మలకు..

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ పరిధిలో తాము చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని కోరుతూ కేఎంసీ కాంట్రాక్టర్లు సోమవారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. 2022–23 కాలంలో ఎస్‌డీఎఫ్ నిధుల కింద పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లుల పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ఇప్పించాలని కోరారు. కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పసుపులేటి వెంకటేశ్వరరావు, బండి సతీష్, వెంకటనారాయణ, జోగేందర్, బషీర్, తుమ్మలపల్లి వీరభద్రం, ఉమామహేశ్వరరెడ్డి ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని..

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలో పార్కుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టర్ వర్కర్లకు ఐదునెలల నుంచి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.రామయ్య, నగర ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు ములకలపల్లి లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, బొమ్మకంట రమేష్, నాయకులు స్వప్న, బుచ్చయ్య, స్వరూప, శిరీష కుమారి, పద్మ, భవాని పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ తొలగించాలని..

ఖమ్మంఅర్బన్: నగరంలోని నాలుగో డివిజన్ మంచికంటి నగర్ ఏరియాలో ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ లైన్ కరెంటు తీగలను తక్షణమే తొలగించాలని సీపీఎం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ డీఈ రామారావుకు వినతిపత్రం అందించారు. పార్టీ డివిజన్ కార్యదర్శి వై.విక్రం, హవేలి కార్యదర్శి దొంగలు తిరుపతిరావు ఉన్నారు.

శ్మశానవాటిక స్థలాన్ని కాపాడాలని..

నగరంలోని ఏడో డివిజన్‌లో ఉన్న శ్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై చర్య తీసుకుని ఆ స్థలాన్ని రక్షించాలని సీపీఎం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు ఎన్నింటి రమ్య, ధనియాకుల నాగేశ్వరరావు, అమరావతి, వెంకటాద్రి, వెంకట్, అంజయ్య, వీరభద్రంరావు, శ్రీనివాసరావు ఉన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలోని సమస్యలు పరిష్కరించాలని అంబేడ్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో డీఓసీలోని అదనపు కలెక్టర్ శ్రీజకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామళ్ల సత్యం, రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి

నేలకొండపల్లి: అభివృద్ధి పనులను ప్రతీ గ్రామంలో శరవేగంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత నెలలో జరిగిన సమావేశంలో వచ్చిన అంశాలపై వాటి పరిష్కారాలను అడిగి తెలుసుకుని శాఖల వారీగా సమీక్ష చేశారు. అధికారులు కె.రామారావు, లక్ష్మికుమారి, అశోక్‌రాణి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త సందడి షురూ..

మొదలైన న్యూ ఇయర్ కేక్‌లు, స్వీట్ల విక్రయాలు

- ఆకట్టుకుంటున్న ఆఫర్లు
- రంగుల ముగ్గులు, అలంకరణ వస్తువులు ప్రత్యేకం

ఖమ్మంగాంధీచౌక్: నూతన సంవత్సర వేడుకల సందడి మొదలైంది. న్యూ ఇయర్ అనగానే అందరికి గుర్తుకు వచ్చేది కేక్‌లు, స్వీట్లు. పాత ఏడాదికి గుడ్ బై చెబుతూ.. కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ కేక్‌లు కట్ చేయటం, స్వీట్లు పంచుకోవటంతో పాటు విందులు కూడా జరుపుకోవడం ఆనవాయితీ. దీనిని దృష్టిలో పెట్టుకొని మార్కెట్‌లో వివిధ వర్గాల వారికి కేక్‌లతో పాటు, తినుబండారాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. కేక్‌లు, స్వీట్లతో పాటు కూల్‌డ్రింక్స్, బిర్యానీలు, వెజ్, నాన్ వెజ్ ఆహార పదార్థాలు విక్రయాలు జోరందుకున్నాయి. బుక్‌స్టాళ్లలో క్యాలెండర్లు, డైరీల విక్రయాలు సాగుతున్నాయి. బుధవారం నుంచి 2025 నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో 2024కు గుడ్‌బై చెబుతూ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ జరుపుకునే వేడుకలపై ప్రత్యేక కథనం...

మహిళలు బిజీబిజీ..



రంగులు కొంటున్న మహిళలు

ముగ్గులతో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు మహిళలు వ్యాపార వీధుల్లో సందడి చేస్తున్నారు. రంగురంగుల ముగ్గులతో పాటు చమ్కీలతో కూడిన మెరిసే ముగ్గులను, ముగ్గులు వేసే పరికరాలు కొంటున్నారు. ఇళ్ల అలంకరణల వస్తువులు, అవసరమైన గాజు సామగ్రి వంటి వాటిని కూడా కొనుగోళ్లు చేస్తున్నారు. కొత్త సంవత్సరంలో ఇళ్లు కొత్తగా కనిపించేందుకు వివిధ రకాల అలంకరణ వస్తువులు కర్టెన్లు, ఫ్లవర్ వాజ్‌లు వంటివి కొనుగోలు చేస్తున్నారు.



విక్రయానికి సిద్ధంగా ఉన్న కేక్‌లు, స్వీట్లు



ప్రత్యేకంగా తయారీ..

స్వీట్ షాపుల్లో, బేకరీల్లో వివిధ రకాల కేకులు, స్వీట్లు విక్రయిస్తున్నారు. కొందరు తమ అభిరుచి మేరకు ఆర్డర్లు ఇచ్చి కేకులు తయారు చేయించుకుంటున్నారు. ఖమ్మం నగరంలోని పేరున్న బేకరీల్లో వివిధ రకాల ఫ్లేవర్లలో తయారు చేసి విక్రయిస్తున్నారు. బేకరీల్లో సైజు, రకాన్ని బట్టి కేజీ రూ.500లు ఆపైన ధరలతో కేక్‌లను విక్రయిస్తుండగా, మరికొన్ని బేకరీల్లో రూ.250ల నుంచి ఆపైన ధరలతో కేక్‌లను విక్రయిస్తున్నారు. రహదార్లు, వీధి వీధినా టెంట్లు వేసి కేక్‌లును విక్రయించేందుకు కొందరు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇక స్వీట్ దుకాణాల్లో కూడా గిరాకీ పెరిగింది. రకరకాల స్వీట్లను నూతన సంవత్సర స్పెషల్‌గా విక్రయిస్తున్నారు.

ఆఫర్లతో ఆకట్టుకుంటూ..

బేకరీల్లో, రహదార్ల వెంట కేక్‌లకు కూల్‌డ్రింక్స్‌ను ఆఫర్లుగా పెట్టారు. కేజీ కేక్ కొనుగోలు చేస్తే ఒక కూల్ డ్రింక్ బాటిల్ ఉచితంగా ఇచ్చే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. యువతను ఆకర్షించే విధంగా ఆఫర్లు పెడుతున్నారు. కొన్ని బేకరీలు, స్వీట్ల దుకాణాల్లో న్యూ ఇయర్ ఆఫర్లుగా స్వీట్లను కొంత మేరకు తక్కువ ధరలను ఆఫర్లగా పెట్టి విక్రయిస్తున్నారు. ఇక బిర్యానీలకు కూడా ఆఫర్లు ఇస్తున్నారు. ఒక్కో బిర్యానీకి ఒక లీటరు కూల్ డ్రింక్ ఆఫర్ చేస్తూ ఏర్పాట్లు సాగుతున్నాయి.

ఓ కొత్త ఉత్సాహంతో..



నూతన సంవత్సరం అంటే ఓ కొత్త ఉత్సాహం. ఇంటిలో కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులం అంతా కలిసి న్యూ ఇయర్ వేడుకలను ప్రతీ ఏటా డిసెంబర్ 31న జరుపుకుంటాం. ఈ వేడుకల కోసం స్వీట్లను, కేక్‌లను కొనుగోలు చేస్తున్నాం. కొత్త సంవత్సరం ఆనందం బాగుంటుంది. అంతా ఉత్సాహంగా గడుపుతాం. కేకలకు ఆర్డరు ఇచ్చాం.

– స్వప్న, ముదిగొండ

ఆర్డర్లు చేశాం..



కొత్త సంవత్సరం అంటే ఓ పెద్ద పండుగ. ప్రతి ఏటా ఈ వేడుకలను స్నేహితులమంతా కలిసి జరుపుకుంటాం. స్వీట్లు, కేక్‌లు ఆర్డర్ చేశాం. ఇష్టమైన బిర్యానీలను కూడా ఆర్డరు చేశాం. స్నేహితులం అంతాకలిసి పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త సంవత్సరానికి స్వాగతం చెబుతాం. ఆటపాటలతో ఎంజాయ్ చేస్తాం.

– కుందా సంపత్, చర్చి కాంపౌండ్, ఖమ్మం

డిజైన్ ఆధారంగా ధరలు..



న్యూయర్ వేడుకలకు ప్రత్యేకంగా కేక్‌లు, స్వీట్లు తయారు చేశాం. యువత, విద్యార్థులు, కుటుంబాల అభిరుచుల మేరకు కేక్‌లు, స్వీట్లు తయారు చేశాం. యువత, విద్యార్థుల నుంచి ప్రత్యేక ఆర్డర్లు ఉన్నాయి. కేక్‌లకు ఆర్డర్లు బాగా ఉన్నాయి. కేక్‌లు సైజు, డిజైన్ ఆధారంగా ధరలు నిర్ణయించి విక్రయిస్తున్నాం.

– బుస్సా రాము, రామా స్వీట్స్ అండ్ బేకరీ కస్బా బజార్, ఖమ్మం

ప్రత్యేకంగా తయారీ..



న్యూ ఇయర్‌కు మిఠాయి పొట్లం ప్రత్యేకం. హైదరాబాద్ తరహాలో బకలావా గిఫ్ట్‌బాక్స్‌లను విక్రయిస్తాం. అన్ని వర్గాల వారు ఈ తరహాలో గిఫ్ట్ బాక్సులను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే ఆర్డర్లు వచ్చాయి. వీటితో పాటు స్వీట్స్, కేక్స్, ప్రత్యేకమైన చాక్లెట్స్ కూడా విక్రయిస్తున్నాం.

– కురువెళ్ల ప్రవీణ్‌కుమార్, మిఠాయి పొట్లం యజమాని,ఖమ్మం

జోన్ల ఏర్పాటుకు సన్నాహాలు

ఖమ్మంమయూరిసెంటర్: నగర పాలకసంస్థలో జోనల్ వ్యవస్థ ఏర్పాటుపై కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీఉల్లా సోమవారం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నగరంలో ఐదు జోన్‌లను ఏర్పాటు చేసేందుకు చర్చించారు. పారిశుద్ధ్యం మెరుగుపర్చాలంటే జోనల్ వ్యవస్థ ద్వారానే సాధ్యమవుతుందని అధికారులు భావించారు. జోనల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఉండేలా సన్నాహాలు చేస్తున్నారు. రెండు రోజుల్లో జోన్ల ఏర్పాటుపై పూర్తి స్థాయి నివేదికలు పూర్తి చేసిన తర్వాత, వారం రోజుల్లో వీటిని ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు.

భూముల్లో హద్దులు పెట్టొద్దని నిరసన



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ఖమ్మంఅర్బన్: నాగపూర్–అమరావతి హైవే నిర్మాణానికి భూములు ఇవ్వడం ఇష్టం లేక కోర్టును ఆశ్రయించగా కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ భూముల్లో హద్దులు ఏర్పాటు చేయడమే కాక పరిహారానికి అంగీకరించాలని ఒత్తిడి చేస్తున్నారని బాధిత రైతులు వాపోయారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని నేషనల్ హైవే అథారిటీ ప్రధాన కార్యాలయం వద్ద నిరసన తెలిపి పీడీ రామానుజరెడ్డికి వినతిపత్రం అందజేశారు. తీర్థాల నుంచి వందనం మధ్య భూసేకరణపై రైతులు, ప్లాట్ల యజమానులు సుమారు 130 మంది హైకోర్టులో కేసులు వేశారు. ఇంతలోనే తమకు సమాచారం లేకుండా హద్దులు ఏర్పాటు చేయడంతో పాటు పరిహారానికి అంగీకరించాలని ఫోన్ చేసి ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. ఈమేరకు హైకోర్టులో కేసు నడుస్తున్నందున ఎలాంటి పనులు చేపట్టొద్దని కోరారు. రైతులు తక్కెళ్లపాటి భద్రయ్య, నాగండ్ల శ్రీధర్, వెంకటయ్య, సుధీర్, రవీందర్, ఎస్.నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పోరాటాల వేగుచుక్క ఎస్‌ఎఫ్‌ఐ



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న విక్రమ్

ఖమ్మంమయూరిసెంటర్: విద్యార్థి ఉద్యమ పోరాటంలో ఎస్ఎఫ్ఐ వేగుచుక్కగా ఉందని, విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు సాగించిన ఏకైక సంఘం అని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వై.విక్రమ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల వద్ద సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ... ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్, మాజీ నాయకులు సదానందం, జిల్లా నాయకులు వినోద్, మనోజ్, రమ్య, సుశీల, రాగిణి, పూజిత, అలేఖ్య, త్రినాథ్, సంగీత్ , అంజలి, భవాని, సింధు, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణను అడ్డుకున్న అధికారులు

నేలకొండపల్లి: ఇరిగేషన్ స్థలాన్ని ఆక్రమించుకునే యత్నం చేయగా అధికారులు అడ్డుకున్నారు. సోమవారం మండలంలోని సింగారెడ్డిపాలెం రెవెన్యూ పరిధిలోని కాల్వ కట్టలు, తూములకు చెందిన స్థలాలను చదును చేస్తుండగా పనులు చేపట్టగా విషయం తెలుసుకున్న ఆర్ఐ రవి, సర్వేయర్ మధు, ఇరిగేషన్ ఏఈ మదీనాలు ఘటనా స్థలంకు చేరకుని పనులను నిలిపివేశారు. పనిచేస్తున్న జేసీబీని స్వాధీనం చేసుకున్నారు.

విద్యార్థులకు అవగాహన

రఘునాథపాలెం: బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థినులను స్థానిక పోలీస్‌స్టేషన్ సందర్శనకు తీసుకెళ్లారు. పోలీస్ విధులపై సీఐ ఎండి.ఉస్మాన్, ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించారు. మహిళా సాధికారత మిషన్ జిల్లా సమన్వయకర్త ఎస్‌డి.సమీన్, జెండర్ స్పెషలిస్ట్ పి.ప్రమీల, ఎస్ఎఫ్ఎల్ సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అయోడిన్ లోపంపై..

ఖమ్మంఅర్బన్: నగరంలోని ఇందిరానగర్ పాఠశాలలో విద్యార్థులకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో సోమవారం అయోడిన్ లోపంపై డాక్టర్ మౌనిక అవగాహన కల్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం స్నేహలత, సుధారాణి, యోగేశ్వరి, శశికల, నాగశ్రీ, రాజేంద్రప్రసాద్, రామ్, నాగఫణి, ఉపేందర్, నవీన్ తదితరులు ఉన్నారు.

కార్పొరేట్ స్థాయిలో ఫలితాలు సాధించాలి



బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

నేలకొండపల్లి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈఓ బి.చలపతిరావు అన్నారు. మండలంలోని నాచేపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. దాతలు దొండపాటి సాత్విక్, శ్రీహాస్, ఫౌండేషన్ సభ్యులు సీతారామయ్య, ముత్తినేని సురేష్, చంద్రకాని, నవీన్, షేక్ రశీద్, వెంకటేశ్వరరావు, హెచ్ఎంలు కోటేశ్వరరావు, సురేష్, వీరబాబు పాల్గొన్నారు.

నల్లగొండకు సీపీఐ శ్రేణులు

ఖమ్మం మామిళ్లగూడెం: నల్లగొండలో సోమవారం జరిగిన సీపీఐ శత వసంత ప్రారంభ సభకు ఖమ్మం నుండి పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వాహనాలను ఖమ్మంలోని పార్టీ కార్యాలయం వద్ద జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రారంభించి మాట్లాడారు. నల్లగొండ సభ తర్వాత జిల్లాలో మండలాలు, గ్రామ స్థాయిలో శత వసంత సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, జానీమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌పై వ్యాఖ్యలు గర్హనీయం



ఖమ్మం మామిళ్లగూడెం: అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



ఖమ్మంరూరల్: ఎం.వెంకటాయపాలెంలో..

ఖమ్మంరూరల్: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో మండలంలోని ఎం.వెంకటాయపాలెంలో సోమవారం అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య మాట్లాడారు. సీఐటీయూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జలగంనగర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి పి.మోహన్‌రావు, నాయకులు మలీదు నాగేశ్వరరావు, మల్లయ్య, వెంకన్న, సత్యం, రామదాసు, స్వామి, యాదగిరి, నర్సయ్య, సుబ్బయ్య, ఉపేందర్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: బీఆర్.అంబేడ్కర్‌ను పార్లమెంట్‌లో కించపరిచేవిధంగా మాట్లాడిన కేంద్రం మంత్రి అమీత్ షా రాజ్యాంగ ద్రోహి అని వామపక్ష నాయకులు అన్నారు. ఈ మేరకు సీపీఐ, సీపీఎం, సీపీఎం(ఎంఎల్) మాస్‌లైన్, ఎన్డీ పార్టీల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు జమ్ముల జితెందర్‌రెడ్డి, విక్రం, అశోక్, రాజేంద్రప్రసాద్, బాబు, జానీమియా, లతాదేవి, గోవిందరావు, నర్సింహరావు, కళావతి, వెంకటేశ్వరావు, శివరామకృష్ణ, రామాంజనేయులు, ఏసు, శంకరయ్య,రమేష్, శ్రీను, నాగేశ్వరరావు ఉన్నారు.

న్యాయం, శాంతి స్థాపనకు కృషి



మాట్లాడుతున్న అజాహరుద్దీన్

ఖమ్మం మామిళ్లగూడెం: సమాజంలో న్యాయం , శాంతి స్థాపన కోసం ముస్లింలు ముందుకు రావాలని జమాతె ఇస్లామీ హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అజాహరుద్దీన్ పిలుపునిచ్చారు. ఖమ్మంలోని సంఘం కార్యాలయంలో సోమవారం జిల్లా అధ్యక్షుడు జైనుల్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతియుత, న్యాయవంతమైన సమాజాన్ని నిర్మించేలా అందరూ ఉన్నతమైన స్వభావం కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మజీద్‌తో పాటు మొహమ్మద్ ఇలియాస్, అబ్దుల్ సమీ, అబ్దుల్ మాలిక్, నిజాముద్దీన్, షేక్ రఫీ, అస్మా అన్జుమ్, అస్సియా అన్జుమ్, హుస్సేన్‌బీ, ఖాసిమా షాహీన్, సుబూర్, అలీ, అక్బర్ మూసా, షేక్ హసన్‌మియా, ముజీబ్, అబ్దుల్ రజాక్, గౌస్, ఇలియాస్, మాలిక్ ఫయాజ్, ఖాసిం ఉన్నారు.

టాలెంట్‌టెస్ట్‌లో ప్రతిభ

ఖమ్మంఅర్బన్: నగరంలోని కై కొండాయిగూడెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని బి.భార్గవి సాంఘికశాస్త్ర మండల స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించినట్టు హెచ్ఎం శ్రీదేవి తెలిపారు. ఈ మేరకు సోమవారం భార్గవిని అభినందించారు.

కూసుమంచి: కూసుమంచిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణా సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో చేగొమ్మ ఉన్నత పాఠశాల విద్యార్థులు సురేష్‌బాబు, పవన్‌తేజ, త్రివిక ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరిని హెచ్ఎం రాధాకృష్ణ, సోషల్ టీచర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

చెరువును ఆక్రమణ నుంచి విడిపించాలి

ఖమ్మంరూరల్: మండలంలోని ఏదులాపురం చెరువు ఆక్రమణకు గురైనప్పటికీ సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామానికి చెందిన దండి రంగారావు, వెంపటి రాము అన్నారు. ఈ మేరకు సోమవారం పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామాభివృద్ధి ప్లాన్ సమావేశంలో చెరువును ఆక్రమణల చెర నుండి విడిపించాలన్నారు. స్పందించిన ఎంపీఓ రాజారావు వెంటనే తీర్మానం చేసి ఆక్రమణ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఎం.రవి, మేళ్లచెరువు సాయి, ఆర్.గోపి, ఎం.నరేష్, ఎస్.వెంకటేశ్వర్లు, వి. సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

సన్మానం

ఖమ్మం లీగల్: స్థానిక ఫ్యామిలీ కోర్టు ముఖ్య పరిపాలన అధికారి కేవీ.కృష్ణమోహన్ విరమణ సభకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ హాజరై ప్రసంగించారు. సోమవారం నిర్వహించిన ఈ సభలో కృష్ణమోహన్ దంపతులను సన్మానించారు. అదనపు జిల్లా న్యాయమూర్తి ఉమాదేవి, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి అర్చనాకుమారి, న్యాయశాఖ ఉద్యోగులు రాజు, నంచర్ల వెంకటేశ్వర్లు, మధు, సుధాకర్, రవి, వేణు పాల్గొన్నారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్, మేయర్

ఖమ్మంమయూరిసెంటర్: గ్రీవెన్స్‌కు వచ్చే ప్రజల సమస్యలను విని, వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. సోమవారం కేఎంసీలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి కమిషనర్ ఫిర్యాదులు స్వీకరించారు. తొలుత గ్రీవెన్స్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిర్యాదుల వివరాలను వెంటనే తెలుసుకోవాలని, అక్కడే పరిష్కారమయ్యేవి ఉంటే పరిష్కరించాలన్నారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. ఒకే సమస్యపై పదేపదే తిరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా, ఆర్‌ఓ జి.శ్రీనివాస్, ఈఈ కృష్ణాలాల్, ఏఓ శివలింగం, ఆర్ఐ జ్యోతి, శానిటేషన్ సూపర్‌వైజర్ సాంబయ్య పాల్గొన్నారు.

కలెక్టర్ అభినందనలు



అభినందన లేఖతో డైరెక్టర్ అరుణ్, విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని గీతాంజలి పాఠశాల యజమాన్యాన్ని, విద్యార్థులను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందిస్తూ లేఖ అందించినట్లు కరస్పాండెంట్ టీవీ అప్పారావు, డైరెక్టర్లు టి.పద్మ, అరుణ్‌లు తెలిపారు. మున్నేరు వరద బాధితులకు యజమాన్యం, విద్యార్థులు విరాళాన్ని అందించటంపై అభినందనలు తెలుపుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారన్నారు.

వితరణ

ఖమ్మంరూరల్: మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో లెప్రసీ కాలనీలో ఖమ్మంకు చెందిన గ్రేస్ సొసైటీ ఆధ్వర్యంలో బాధితులకు సోమవారం బియ్యం, నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, నూతన వస్త్రాలు అందించారు. సంస్థ అధ్యక్షుడు ఎం.జాకబ్, తిరుపతిరావు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో సత్తా



విజేతలతో పాఠశాల యాజమాన్యం

తిరుమలాయపాలెం : జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో దమ్మాయిగూడెం ఎస్ఎస్ విద్యాలయం విద్యార్థులు సత్తా చాటారు. సీనియర్ లెవెల్ –3 కేటగిరీలో బి.విద్యశ్రీ, లెవెల్ – 4 కేటగిరీలో సహజకృష్ణ ప్రథమ బహుమతులు గెలుచుకున్నారు. జిల్లాలో 50కి పైగా పాఠశాలలు పోటీల్లో పాల్గొనగా మొదటి రెండు బహుమతులు తమ పాఠశాలకు దక్కాయని కరస్పాండెంట్ బి.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు పి.వెంకోబ తెలిపారు. అబాకస్ ఇన్‌చార్జ్ గౌతమి, ఉమారాణి హర్షం వ్యక్తం చేశారు.

నిబంధనలు పాటించాలి

కూసుమంచి: న్యూ ఇయర్ వేడుకలు నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై నాగరాజు కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని, వాహనాలతో గుంపులుగా రోడ్లపైకి రావద్దని, వాహన ర్యాలీలు నిషేధమన్నారు. మద్యం దుకాణాల వారు సమయం దాటిన తరువాత విక్రయాలు చేస్తే చర్యలు తప్పవన్నారు.

డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ



కామేపల్లిలో..

ఖమ్మం సహకారనగర్: టీఎస్‌యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యాన రూపొందించిన నూతన సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లను సోమవారం నల్లగొండలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, పత్రిక సంపాదక వర్గ సభ్యుడు జి.వి.నాగమల్లేశ్వరరావు, సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు, వెంకన్న, షమీ, రాంబాబు, నర్సయ్య, సురేష్, రాందాస్ ఉన్నారు.

కామేపల్లి: టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను మండల కేంద్రంలో కామేపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శైలా ఆవిష్కరించారు. రమణ, శేషయ్య, నరసింహారావు, ధర్మ, రమేష్, రవీందర్, వెంకటేశ్వర్లు, కొండల్‌రావు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్లు..

ఖమ్మంఅర్బన్: పీఆర్‌టీయూ క్యాలెండర్లను ఎంఈఓ కేవీ శైలజ ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు కట్టా శేఖర్, అర్బన్, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, రవికిరణ్, పుసులూరి శ్రీనివాసరావు, శాంతిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఖమ్మంక్రైం: నగరంలోని రిసార్ట్ ఫంక్షన్ హాల్‌లో విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అధ్యక్ష, కార్యదర్శులు రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ, సాధు ప్రతాప్‌రెడ్డి, సంఘం గౌరవాధ్యక్షుడు రాములునాయక్, అశోక్‌కుమార్, బుచ్చయ్య, ఈశ్వరయ్య, నర్సయ్య, పెన్షనర్ల గౌరవాధ్యక్షుడు ఏర్నేని రామారావు, స్తంభాద్రి ఆస్పత్రి వైద్యులు సురేష్‌కుమార్, హర్షతేజ, గట్టినేని సురేష్, కృష్ణ సుమంతు ఉన్నారు.



ఖమ్మంఅర్బన్: పీఆర్‌టీయూ క్యాలెండర్లు..



ఖమ్మంక్రైం: విశ్రాంత అధికారుల క్యాలెండర్లు..